మార్పు కోసం...
# మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

విలేకరులు కావలెను
హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను
మరిన్ని వివరాలకు సంపాదించండి
సెల్:9154842842

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 186 26 మంగళవారం, డిసెంబర్ 2023 పేజీలు: 4/వెల రూ5/-

### లోక్‌సభ ఎన్నికలపై
# బిజెపి నజర్
### 28న హైదరాబాద్‌కు అమిత్ షా రాక

**న్యూఢిల్లీ,డిసెంబర్25(మరో ఉదయం):**



లోక్‌సభ ఎన్నికలపై భారతీయ జనతా పార్టీ దృష్టి సారించింది. మొననటి అసెంబ్లీలో 8 సీట్లు సాధించడంతో పాటు, ఓట్ల శాతం పెరగడంతో బిజెపిలో ఆత్మవిశ్వాసం కూడా పెరిగింది. దీంతో పార్లమెంట్ ఎన్నికల్లో గతం కన్నా ఎక్కువ సీట్లు సాధించడంపై ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలో ఈనెల 28వ తేదీన కేంద్రమంత్రి అమిత్ షా తెలంగాణకు రానున్నారు. రంగారెడ్డి జిల్లా కొంగర్ కలాన్‌లో పార్లమెంట్ ఎన్నికలపై అమిత్ షా సమావేశం నిర్వహించనున్నారు. మండల అధ్యక్షుల నుంచి రాష్ట్ర అధ్యక్షుడు వరకు 1200 మందితో భేటీ కానున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేపట్టాల్సిన వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. అదే రోజు అసెంబ్లీలో బీజేపీ శాసనసభ పక్ష నేతను నిర్ణయించనున్నారు.తెలంగాణా రాష్ట్రంలో పన్నెండు పార్లమెంట్ సీట్లు గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రణాళికలు రూపొందిస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు ఎంపీ సీట్లు గెలిచిన బీజేపీ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 8 ఎమ్మెల్యే సీట్లు గెలిచింది. ఇదే ఊపుతో పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి సీనియర్లు కిషన్ రెడ్డి, డీకే అరుణ, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావు, జితేందర్ రెడ్డి, చాడా సురేష్ రెడ్డి, కొండా, బూర నర్సయ్య గౌడ్ తదితరులు సిద్ధమవుతున్నారు.


## నేడు ఢిల్లీకి సిఎం రేవంత్
### ప్రధాని మోడీతో సమావేశం అయ్యే ఛాన్స్
### రేవంత్‌ను కలిసిన మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్25(మరో ఉదయం):**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ మేరకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అదేరోజు సాయంత్రం 4 గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ భేటీ అనంతరం ఏఐసీసీ అగ్రనేతలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో టీపీసీసీ చర్చలు, పార్లమెంట్ ఎన్నికలపై చర్చించనున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెట్టి సోమవారం సిఎం రేవంత్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఆయన వెంట ఎన్నారైలు కూడా ఉన్నారు.

### తెల్ల కార్డులు ఇవ్వకుండా గ్యారెంటీల
# అమలు ఎలా



### ఆరు గ్యారెంటీలకు ముందు కార్డులు ఇవ్వాలి
### జేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్

**కరీంనగర్,డిసెంబర్25(మరో ఉదయం):**

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలోని ప్రధానమైన 6 హామీలను అమలు కోసం దరఖాస్తుల స్వీకరణను స్వాగతిస్తున్నామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. అయితే తెల్ల రేషన్ కార్డే అందుకు ప్రధాన అర్హతగా పేర్కొనడం పట్ల సందేహం వ్యక్తం చేశారు. కొత్తగా రేషన్ కార్డుఉల ఇవ్వకుండా పేదలకు ఎలా న్యాయం చేస్తారని అన్నారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ 'కాంగ్రెస్ 6 హామీలకు దరఖాస్తులు సరే.. కొత్త రేషన్ కార్డులేవని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఇంకా లక్షలాది మంది రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకునేందుకు రెడీగా ఉన్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలి. 6 గ్యారెంటీల హామీలను వారికి సైతం వర్తింపజేయాలని బీజేపీ జాతీయ ప్రధార కార్యదర్శి బండి సంజయ్? అన్నారు. రాజకీయాలకు అతీతంగా లబ్దిదారులను గుర్తించేందుకు అన్ని పార్టీలను భాగస్వాములను చేయండి. ముందు 6 గ్యారెంటీల అమలుకు నిధులెలా సమకూరుస్తరు? అప్పుల ఊబిలో కూరుకుపోయిన తెలంగాణను ఎట్లా గ్టటెక్కిస్తారో సమాధానం చెప్పాలి. ముస్లిం దేశాలే నిషేధించిన తబ్లిక్ జమాతేకు నిధులెట్లా ఇస్తరని ప్రశ్నించారు. గతంతో కోవిడ్ మహమ్మారి ప్రబలడానికి తబ్లిక్ జామాతే కారణం. ఉగ్రవాదులను తయారు చేసే సంస్థకు నిధులివ్వడం వెనుక ఉద్దేశమేంటి? ప్రభుత్వం తక్షణమే నిధులను ఉప సంహరించుకోవాలి. ఇలాంటి సంస్థలను ప్రోత్సహిస్తే శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని బండి సంజయ్?అన్నారు. 'బీఆర్ఎస్ ను ప్రజలు ఓడించినా కేటీఆర్?అహంకారం తగ్గలేదు. ఇంకా అధికారంలో ఉన్నట్లుగా భ్రమల్లో ఉంటూ మాట్లాడుతున్నడు. 50 లక్షల కోట్ల సంపద సృష్టిస్తే.. ఒకటో తేదీన జీతాలు ఎందుకు ఇవ్వలేదు. భూములు ఎందుకు అమ్మాల్సి వచ్చింది. దళిత బంధు అందరికీ ఎందుకు ఇవ్వలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీదారు కానేకాదు. వారి డిపాజిట్లు గల్లంతు కావడం తథ్యం' అని సంజయ్ అన్నారు

## లోక్‌సభ ఎన్నికలపై
# బిఆర్ఎస్ దృష్టి
### నియోజకవర్గాల వారీగా కెటిఆర్ సమీక్ష
### చేవెళ్ల నేతలతో తెలంగాణభవన్‌లో భేటీ
### అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కార్యచరణకు సిద్ధం
### విస్తృతంగా పర్యటిస్తూ ముందుకు సాగాలన్న కెటిఆర్

**హైదరాబాద్,డిసెంబర్25(మరో ఉదయం):**



## ప్రజాసంక్షేమమే బిజెపి లక్ష్యం
### ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



**విజయవాడ,డిసెంబర్25(మరో ఉదయం):**

బీజేపీప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. సోమవారం నాడు బీజేపీ కార్యాలయంలో పురందేశ్వరి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ...'ఏపీలోని గ్రామల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తుంది. బీజేపీ అభివృద్ధి నిరోధకంగా పనిచేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తుంది. గ్రామ సడక్ యోజన వంటి గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి. సమాజంలోని అట్టడుగు ప్రజలకు సంక్షేమం అందించడమే బీజేపీ లక్ష్యం. కేంద్ర నిధులు గ్రామాలకు చేరకపోతే ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది. ఏపీ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కేంద్రం ఇచ్చిన నిధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నాం అని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. కేంద్రం మంజూరు చేస్తున్న ఇళ్లను కూడా పూర్తి చేయడం లేదన్నారు. అంతకుముందు దివంగత ప్రధాని వాజ్‌పేయ్ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# వాజ్‌పేయికి నేతల ఘనంగా నివాళి

### స్మృతివనం వద్ద రాష్ట్రపతి, ప్రధాని నివాళులు
### మంత్రులు, బిజెపి నేతలు ఘనంగా పుష్పాంజలి

**న్యూఢిల్లీ,డిసెంబర్25(మరో ఉదయం):**



మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 98వ జయంతి సందర్భంగా యావత్ భారతం ఆయన్ని స్మరించుకుంది. ఢిల్లీలో వాజ్‌పేయ్ స్మృతివనం వద్ద ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌది ముర్మ, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మంత్రులు,రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా, స్పీకర్ ఓం బిర్లా తదితరులు పుష్పాంజలి ఘటించారు. ప్రధాని నరేంద్ర మోడీ ట్విట్టర్ వేదికగా వాజ్‌పేయికి నివాళుల ర్పించారు. భారతదేశాన్ని బలోపేతం చేయడానికి, అభివృద్ధి చేయడానికి అటల్ బిహారీ వాయిపేయి తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవ మనందరికీ స్ఫూర్తిదాయకం. వాజ్ పేయి చేసిన అభివృద్ధి పనులను లక్షలాది మంది భారతీయుల జీవితాలను ప్రభావితం చేశాయని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా వాజ్‌పేయికి నివాళు లర్పించారు. భరతమాత వైభవాన్ని తిరిగి తీసుకు రావడమే జీవిత లక్ష్యంగా పెట్టుకున్న అటల్ జీ తిరుగులేని సూత్రాలతో దేశంలో సుపరిపాలన అందించారని గుర్తు చేసుకున్నారు. వాజ్‌పేయి తన దృక్పథాన్ని సాకారం చేయడం ద్వారా భారత రాజకీయాలకు కొత్త మార్గాన్ని అందించారని తెలిపారు. అద్వితీయ దేశభక్తుడైన అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా నివాళుర్పించారు. ప్రధానిగా అటల్ దూరదృష్టితో తీసుకున్న అనేక నిర్ణయాలు.. నేడు బలమైన భారతదేశానికి పునాది అని చెప్పారు. వాజ్ పేయి చేసిన సేవలను స్మరించుకుంటూ మోడీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం 'సుపరిపాలన దినోత్సవాన్ని' ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటుంది. అందరికీ సుపరిపాలన దినోత్సవ శుభాకాంక్షలని చెప్పారు. వాజ్ పేయి అనగానే 1998లో పోఖ్రాన్ అణుపరీక్ష, 1999 కార్గిల్ యుద్ధంలో భారత్ విజయం ప్రతి భారతీయుడి మదికి గుర్తుకొస్తాయి. అయితే ప్రధాని వాజ్ పేయి హయాంలోనే 2001 డిసెంబర్‌లో పార్లమెంటు భవనంపై దాడి జరిగింది. ఆయన ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో, ఢిల్లీ-లాహోర్ బస్సు సర్వీస్ ఫిబ్రవరి 1999లో ప్రారంభించబడింది. ఇది భారతదేశం, పాకిస్తాన్ మధ్య సంబంధాలలో ఒక చారిత్రాత్మక చర్య అంటూ ప్రశంసలు అందుకుంది. ఎమర్జెన్సీ తర్వాత 1977లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో జనతా పార్టీ విజయం సాధించింది. మొరార్జీ దేశాయ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా అటల్ బిహారీ వాజ్ పేయి పనిచేశారు. ఆ సమయంలో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో హిందీ భాషలో ప్రసంగించిన మొదటి నాయకుడు వాజ్‌పేయి. అప్పటి వరకూ ఈ ప్రపంచ వేదికపై ఎవరూ హిందీలో ప్రసంగం చేయలేదు. వాజ్‌పేయిని భారత ప్రభుత్వం మార్చి 27, 2015న దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న'తో సత్కరించింది.భారతీయ జనతా పార్టీని విజయ శిఖరాలకు చేర్చడంలో వాజ్‌పేయి పాత్ర చాలా ముఖ్యమైనది. 1990వ దశకంలో, వాజ్‌పేయి బీజేపీ ముఖ్యమైన వ్యక్తిగా మారారు. 1996లో కేంద్రంలో మొదటిసారిగా.. బీజేపీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడింది. అప్పుడు అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం 13 రోజులు మాత్రమే ప్రధానమంత్రిగా పదవిలో ఉన్నారు. పార్లమెంటులో పూర్తి మెజారిటీ రాకపోవడంతో ఆయన ప్రభుత్వం పడిపోయింది. అయితే, 1998లో అటల్ మళ్లీ ప్రధానమంత్రి పదవికి ఎన్నికయ్యారు. అనంతరం 1999 నుంచి 2004 వరకు మూడోసారి భారత ప్రధానిగా ఉన్నారు. వాజ్ పేయి 1957లో తొలిసారిగా ఉత్తరప్రదేశ్‌లోని బలరాంపూర్ నుంచి జనసంఘ్ టిక్కెట్‌పై గెలిచి లోక్‌సభకు చేరుకున్నారు. అనంతరం అటల్ బిహారీ వాజ్‌పేయి గ్వాలియర్, న్యూఢిల్లీ, లక్నో నుంచి 10 సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. వాజ్‌పేయి 1924 డిసెంబర్ 25న గ్వాలియర్‌లోని షిండే కా బడా ప్రాంతంలో జన్మించారు. తల్లిదండ్రులు కృష్ణ బిహారీ వాజ్‌పేయి, కృష్ణ బాజ్‌పేయి. అటల్ తండ్రి ఉపాధ్యాయుడు. అటల్ బిహారీకి ముగ్గురు అన్నలు, ముగ్గురు సోదరీమణులు ఉన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఢిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స తీసుకుంటూ 16 ఆగస్టు 2018న

### హామీల అమలులో
# కాంగ్రెస్ వెనుకంజ
### మాట తప్పడం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది
### ఎమ్మెల్సీ కవిత విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్25(మరో ఉదయం):**

మాట తప్పడం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. ప్రస్తుతం ఆ పార్టీ అయోమయంలో ఉందని, ఇచ్చిన ఏ హామీని అమలు చేయడం లేదని విమర్శించారు. హిజాబ్ వివాదానికి సంబంధించి సోమవారం మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపైనా తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే కాంగ్రెస్ హామీలన్నింటినీ మరిచిపోయిందని, కర్ణాటకలో 6 హామీలు ఇప్పటికీ అమలు చేయలేదని ఆరోపించారు. 'కర్ణాటకలోని విద్యా సంస్థల్లో హిజాబ్ నిషేధాన్ని ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు.

మార్పు కోసం...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## సింగరేణి ఎవరిని వరించేనో !

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరవాత వస్తున్న సింగరేణి ఎన్నికల్లో అనూహ్యంగా బిఆర్ఎస్ దూరంగా ఉండడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. నాయకులు కూడా రాజీనామా బాట పట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం తరవాత తొలిసారిగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో పట్టుకోసం బిఆర్ఎస్ ప్రయత్నించ లేదు. ఇకపోతే అధికారంలో ఉండగా సింగరేణి విషయంలో బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు అమలు కాలేదన్న విమర్శలు ఉన్నాయి. పలు ప్రధాన సమస్యలపై హోరాహోరీగా ప్రచారం చేపట్టారు. ఇప్పుడు నేరుగా పోటీ చేస్తే తలబొప్పి కట్టవచ్చన్న సమాచారంతో ప్రత్యక్ష పోరుకు బిఆర్ఎస్ దూరంగా ఉందన్న విమర్శలు ఉన్నాయి. మొత్తంగా ఇప్పుడు సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో త్రిముఖ పోరు జరగనుంది. అధికార కాంగ్రెస్ కు ఇప్పుడీ ఎన్నికలు ప్రతిష్టగానే భావించాలి. అయితే కాంగ్రెస్ నేతలు ఎవరు కూడా నేరుగా ప్రచారంలో పాల్గొనడం లేదు. సింగరేణి ఏరియాలో ఇటీవల కాంగ్రెస్ గన విజయం సాధించింది. దాని అనుబంధ ఎఐటియూసి ఇప్పుడు ఇదే ధీమాతో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో నాలుగేళ్లుగా ఎప్పు డెప్పుడా అని ఎదురు చూస్తున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు ఈ నెల 27న జరగను న్నాయి. హైకోర్టు కూడా ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఇక అనివార్యంగా ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ ఎన్నికల కోసం 14 సంఘాలు నామినేషన్లు వేసినప్పటికీ ప్రధాన పోటీ మాత్రం ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, టీబీజీకేఎస్ మధ్య ఉండనుంది. టీబీజీకేఎస్ పోటీకి దూరంగా ఉంటుందని తొలుత ప్రచారం జరిగింది. అయితే తాము బరిలో ఉంటున్నామని శనివారం ఆ యూనియన్ నాయకులు ప్రకటించారు. దీంతో మూడు యూనియన్ల నడుమ త్రిముఖ పోటీ నెలకొంది. ఈ క్రమంలో సింగరేణి కార్మికులు ఏ యూనియన్‌ను ఆదరిస్తారనే విషయం ఆసక్తిగా మారింది. ఇప్పటి వరకు రెండుసార్లు అధికారం దక్కించు కున్న టిజిబికెఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, సింగరేణిపై అధికార పార్టీ నేతుల ముఖ్యంగా ఎమ్మెల్సీ కవిత పెత్తనం పరోక్షంగా ఉండేదన్న విమర్శలు ఉన్నాయి. గతంలో గుర్తింపు సంఘం ఎన్నికలు 2017 అక్టోబర్ 5వ తేదీన జరుగగా, బీఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం (టీబీజీకేఎస్) గెలుపొందింది. కవిత గౌరవాధ్యక్షురాలిగా ఉన్నారు. ఈసారి జరుగుతన్న పోరులో కార్మిక సంఘాలు తమ భవిష్యత్తును పరీక్షించు కునేందుకు ముందుకు సాగుతున్నాయి.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అధికారం కోల్పోవడం తో పాటు..సింగరేణి పరిధిలో కాంగ్రెస్ హవా స్పష్టంగా కనిపించింది. ఇక్కడంతా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే గెలుపొందారు. దీంతో ఆ పార్టీ అధినేత టీబీజీకేఎస్ నాయకులపై ఆగ్రహం వ్యక్తంచేసి పోటీలో ఉండేది లేదని పేర్కొన్నట్లు సమాచారం. దీంతో నిరాశ చెందిన యూనియన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ తమ పదవులకు రాజీనామా చేసినట్లు వార్తలు వచ్చాయి. టీబీజీకేఎస్ ఎన్నికల బరిలో ఉండదని అనుకుంటున్న తరుణంలో తాము పోటీ చేస్తామని యూనియన్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. తాము పోటీ చేస్తున్నామని యూనియన్ నాయకులు చెప్పారు. గనులు, విభాగాలపై తాము సాధించిన హక్కులను కార్మికులకు వివరిస్తున్నారు. ఏఐటీయూసీ హయాంలోనే కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణ, యాంత్రీకరణ ప్రారంభమయ్యిందని, డిపెండెంట్ ఉద్యోగాలు పోగొట్టాయని టీబీజీకేఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, సీపీఐ కలిసి పనిచేసినా సింగరేణిలో మాత్రం ఎవరికి వారే పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ, సీపీఐ అనుబంధ ఏఐటీయూసీ కలిసి పనిచేస్తాయని ప్రచారం జరిగింది. కానీ యూనియన్ ఎన్నికల వరకు వచ్చేసరికి తాము విడి విడిగా పోటీచేసి తమ సత్తా చాటుకునేందుకు సమాయత్తమయ్యాయి. తమ మధ్య పొత్తు ఉండదని, వేర్వేరుగా

పోటీ పడుతామని రెండు యూనియన్లు పేర్కొన్నాయి. దీంతో గుర్తింపు సంఘం ఎన్నికలు రసకందాయంలో పడ్డాయి. ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గతంలో మూడుసార్లు గుర్తింపు సంఘంగా ఉన్నది. ప్రస్తుతం నాలుగోసారి విజయం సాధించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో తమ యూనియన్‌కు కార్మికుల్లో ఆదరణ ఉందని, విజయం సాధించడం ఖాయమని ఏఐటీయూసీ నాయకులు చెబుతున్నారు. టీబీజీకేఎస్ వైఫల్యాలను ప్రచార అస్త్రాలుగా గనులపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. నాటి సిఎం కేసీఆర్ కార్మికులకు పలు హామీలు ఇచ్చారని, కానీ అందులో చాలావరకు నెరవేర్చ లేదని పేర్కొంటు న్నారు. ఎంతోమంది డిపెండెం ట్లకు ఉద్యోగాలు రాకుండా పోయాయని, వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని పేర్కొంటున్నారు. అంతేకాకుండా మెడికల్ అన్‌ఫిట్ దందా, క్వార్టర్, సర్ఫేస్.. ఇలా ఏ పని కావాలన్నా ఒక రేటు కట్టి వసూళ్లు చేశారని, దీంతో కార్మికవర్గంలో టీబీజీకేఎస్ యూని యన్‌పై ఆగ్రహం పెల్లుబుకుతోందని, ఇది తమకు లాభిస్తుందని ఏఐటీయూసీ నాయకులు పేర్కొంటున్నారు. ఐఎన్‌టీయూసీ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ రెండోసారి విజయం కోసం పోరాడుతోంది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరడంతో తమకు లాభిస్తుందని యూనియన్ నాయకులు భావిస్తున్నారు. పైగా కోల్‌బెల్ట్ ప్రాంతంలో ఉన్న 11 నియోజకవర్గాల్లో మొననటి అసెంబ్లీ ఎన్నికల్లో 10 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిచారు. వారు తమ యూనియన్ గెలుపుకోసం కృషి చేస్తారనే భావనలో ఉన్నారు. ఏఐటీయూసీ, టీబీజీకేఎస్ యూనియన్లు కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చలేకపోయాయని, వీటిపై జోరుగా ప్రచారం చేస్తున్నారు. తమ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నందున ఎలాంటి హామీలు ఇచ్చినా నెరవేరే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. గత కొన్నేళ్లుగా అధికారంలో లేకపోవడంతో కేడర్‌లో నైరాశ్యం నెలకొంది. ఇటీవల టీబీజీకేఎస్ నుంచి భారీగా ఐఎన్‌టీయూసీలోకి వలసలు జరుగడంతో గెలుపు తమదేనని భావిస్తున్నారు. ఎన్నికకు మరోరోజు మాత్రమే గడువు మిగిలి ఉండడంతో ప్రతి కార్మికుడిని కలుస్తూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. మొత్తంగా ఇప్పుడు సింగరేణి కార్మికులు ఎవరిని ఆదరిస్తారన్నది చూడాలి.

## చిన్నారుల ప్రతిభకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో

**మంచిర్యాల డిసెంబర్ 25 (మరో ఉదయం):**

హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డుడ్స్ భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు వేల పైచిలుకు కూచిపూడి నృత్య కళాకారులు చేయడం జరిగింది వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు దీనిలో రామకృష్ణాపూర్ కి చెందిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ నుండి సమీక్ష.హైందవి. వేదప్రియ. ఆశ్లేష. అను శ్రీ.అమూల్య. దీక్షిత.మెర్సీరాణి. అభిజ్ఞ. తన్మయ్. హారిక. గాయత్రి. దీక్షిత. వరలక్ష్మి. నృత్య ప్రదర్శన చేయడం జరిగింది దీనిలో గురువులుగా బెల్లంకొండ రావు. సీతా నాగజ్యోతి. పసుమర్తి వెంకటేశ్వర శర్మ. వేదాంతం రాజేష్ శ్యామ్. రామలింగ శాస్త్రి. వనజ ఉదయ్. భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆర్గనైజర్ లలిత. గిన్నిస్ వరల్డ్ బుక్ రికార్డ్ రిషినాద్. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . రాష్ట మంత్రులు పంచాయతీ రాజ్ రూలర్ డెవలప్మెంట్ అనసూయ (సీతక్క). మినిస్టర్ చూపల్లి కృష్ణారావు. (ఆంధ్రప్రదేశ్ మంత్రి) రోజా శిలామణి. కొండ సురేఖ. ఈ ప్రదర్శనను వీక్షించి హర్షద్వానాలు చేశారు. కళాకారులతో నిర్వహించిన ప్రదర్శన రికార్డును వీరు బద్దలు కొట్టారు దీంతో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ పర్యవేక్షకుడు రిషినాథ్ రికార్డును ప్రకటించి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. మంచిర్యాల వాసులు కూచిపూడి నృత్య గురువు మోహినిద్దీన్. సమీక్ష ఆర్ట్స్ అకాడమీ ఆర్గనైజర్ మెర్సీరాణి. పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు




## క్రిస్మస్ సందర్భంగా పేద ప్రజలకి దుస్తుల పంపిణీ

### వరంగల్ ఎంపీ ఆస్పరెంట్

### డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**వరంగల్ జిల్లా డిసెంబర్ 25(మరో ఉదయం)**

ములుగు జిల్లా చింతకుంట గ్రామంలో ఈరోజు వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పేద ప్రజలకి రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు.

రామకృష్ణ మాట్లాడుతూ మారుమూల గ్రామమైనటువంటి చింతకుంటలో కనీసం బస్సు సౌకర్యం కూడా లేకుండా ప్రజలు అక్కడ జీవనం కొనసాగిస్తున్నారు అని ఇక్కడి ప్రజలకి ఎవరికి ఏ సమస్యలు ఉన్న తమ వంతు సహాయం ఉంటుందని తొందరలోనే ఇక్కడ హెల్త్ క్యాంప్ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తానని రామకృష్ణ అన్నారు.రామకృష్ణ తండ్రి పెరుమాండ్ల భాస్కర్ సీనియర్ పాస్టర్ చేత డాక్టర్ రామకృష్ణ సహాయంతో ఉచితంగా ఒక చర్చి నీ నిర్మించి అక్కడ ప్రజలు బయటికి వెళ్లకుండా వారు కట్టించిన చర్చిలోనే ప్రార్థనలు చేసుకునేలా అవకాశం కల్పించారు. ప్రతి సంవత్సరం రామకృష్ణ చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా ఆ గ్రామంలో నివసిస్తున్న ప్రజలకి దుస్తులు మరియు అన్నిరకాలుగా సహాయం చేస్తారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ తల్లిదండ్రులతో పాటు ట్రస్ట్ కు సంబంధించిన వారు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## రాజకీయాల్లో హుందాతనం పోయింది: దగ్గుబాటి

**బాపట్ల,డిసెంబర్25(మరో ఉదయం):**

రాజకీయాలంటే బూతులు తిట్టుకోవడమే.. దానికి ఎదురు జవాబులు ఇచ్చుకోవడం తప్ప ఒరిగిందేమీ లేదని మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో భాష దిగజారిపోయిందని అన్నారు. నిర్మాణాత్మక విమర్శలకు కాలం చెల్లిందని అన్నారు. సోమవారం నాడు కారంచేడులో గ్రామస్తులతో మాటామంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ‘బీజేపీ అధికారంలో లేనప్పుడే పురందేశ్వరి ఆ పార్టీలో చేరారు. కారంచేడులో రోడ్లు వేయలేదని గ్రామస్తులు చెబుతున్నారు. 2019 ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే ప్రస్తుత పరిస్తితుల్లో ఈ రోడ్ల మీద ఇంత స్వేచ్ఛగా తిరగగలిగే వాడిని కాదు. భగవంతుడి దయవల్ల పర్చూరు నియోజకవర్గంలో నేను ఓడిపోవడం మంచిదైంది. ఓడిపోయిన రెండు నెలలకి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నన్ను పిలిచి నా కుమారుడికి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిని చేస్తానని చెప్పారు. జగన్ పెట్టిన నిబంధనలకు వైసీపీలో ఇమడలేమని నిర్ణయించుకున్నామఅని దగ్గుబాటి వెంకటేశ్వరరావు తెలిపారు.

## నర్సంపేట టౌన్ అంబేద్కర్ నగరంలో క్రిస్టమస్ వేడుకలు

**వరంగల్ జిల్లా డిసెంబర్ 25(మరో ఉదయం)**

అంబేద్కర్ నగరంలో క్రిస్మస్ వేడుకలు ముఖ్యఅతిథిగా దళితుల రత్న శ్రీ కల్లేపల్లి ప్రణీదీప్ మహా జన స్పెషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఘనంగా క్రిస్మస్ వేడుకలు ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని మనసారా కోరుకుంటూ

క్రిస్మస్ సామరస్యము కరణస్ఫూర్తికి ప్రతీక ప్రతి ఒక్కరూ సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని అందరికీ దేవుని కృప ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో వేడుకల పాల్గొన్నవారు దామెర సుధాకర్ విద్ధమూరి సంతోష్ రాములు శ్రీనివాస్ సదానందం సరోజన స్వప్న మరికొందరు పాల్గొన్నారు. ఉద్యమ వందనాలతో దళిత రత్న కల్లేపల్లి ప్రణీదీప్ మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు





## జోరుగా మట్టి వ్యాపారం

### అధికారులకు సెలవులు వస్తే వారి ఆగడాలకు అదే లేదు

### గుట్టలు మాయమవుతున్న పట్టించుకోని మైనింగ్ రెవెన్యూ

**జూలూరుపాడు డిసెంబర్ 25 (.మరో ఉదయం ):**

మండల పరిధిలోని వెంగన్న పాలెం గ్రామపంచాయతీలో జోరుగా మట్టి వ్యాపారం. మూడు పూలు ఆరుకాయలుగా కొనసాగిపోయింది. అధికారులకు సెలవులు వస్తే వీరిది ఇష్టారాజ్యమే ఆపేవారు ఉండరు అడ్డు అదుపే లేకుండా రోడ్లపై పరుగులు పెట్టిస్తారు. కన్నెత్తి చూసే నాధుడే కరువైన ఈ పంచాయతీలో ఒంటి గుడిసె రోడ్డులో రైతు వేదిక ముందు గుట్ట దగ్గర అక్రమ మట్టి రవాణా అధికంగా జరుగుతుంది. దాదాపు రోజుకు 100 ట్రిప్పుల ట్రాక్టర్ల మట్టి వివిధ ఏరియాలకు తరలిస్తారు. ఒక్క ట్రాక్టర్ కు ఎనిమిది వందల రూపాయల నుండి వెయ్యి రూపాయల వరకు తీసుకుంటారు అంటే రోజుకు దాదాపుగా 80 వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు వీరి సంపాదన . ఇంతటి సంపాదన కలిగిన వారిని ఎవరైనా ఆపగలుగుతారా ఆపితే వారి పరిస్థితి ఏంటి. ఒకవేళ మట్టి అక్రమ రవాణాని ఆపుతామని ఎవరైనా ఇప్పటివరకు ముందుకొచ్చిన అధికారి ఉన్నారా.. ఇప్పటివరకు ఆపారా ఆపితే ఎందుకు ఈ మట్టి దందా కొనసాగుతోంది. రోజుకు ఇంత సంపాదన ఉన్న ఈ మట్టి వ్యాపారంలో అధికారుల పాత్ర ఉంటుందా. గుట్టలు మాయమవుతున్న మైనింగ్ అధికారులు కానీ రెవెన్యూ అధికారులు కానీ అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదంటే పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు ఎందుకంటే వారి సంపాదన అటువంటిది. మరి వారికి అధికారులు భయపడవలసిందే కావచ్చు. డిసెంబర్ 23 వ తారీకు యల్లంకి గార్డెన్ ముందు వందల ట్రిప్పులు పోసినప్పటికీ ఏ అధికారి కంట కూడా పడకపోవడం విడ్డూరం. ఇటువంటి వారిపై కేసులు నమోదు చేసి ట్రాక్టర్లను సిల్ చేసి ప్రభుత్వ ఆస్తులను కాపాడుతారా. మనకెందుకులే అని వదిలేస్తారా. రాత్రనకా పగలనకా విచ్చలవిడిగా స్పీడ్ తో రోడ్లపై పరుగులు పెడుతున్న ట్రాక్టర్లను ఆపే వారే కరువయ్యారు ఈ ట్రాక్టర్ల తో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో పనులకు వెళ్లొచ్చి నిద్రపోతున్న వారికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న అక్రమ మట్టి వ్యాపారస్తులు. ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకొని ఎంత మేరకు అక్రమ మట్టి తీశారు పరిశీలించి వారికి మట్టి ఎంత తీసారు లెక్క కట్టి వారికి జరిమానా విధించి వారిపై కేసులు నమోదు చేసి ప్రజలకు ఉపశయము కలిగిస్తారని వేడుకుంటున్నారు. ఇంత జోరుగా మట్టి వ్యాపారం జరుగుతున్న కన్నెత్తి చూడని అధికారులు ఇప్పటికైనా మేల్కొని వాటిని అరికట్టవలసిందిగా కోరుతున్నా ప్రజలు.





## క్రిస్మస్ వేడుకల్లో మంత్రులు పొంగులేటి, తుమ్మల

**ఖమ్మం డిసెంబర్ 25 మరో ఉదయం**

నగరంలోని చర్చికాంపౌండ్ లోని సీఎస్ఐ చర్చి లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక ప్రార్థన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి ఫాదర్, బిషప్ లు ఈ సందర్భంగా ఇద్దరి మంత్రులకు ఆశీర్వచనలను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ముందుగా క్రైస్తవ సోదరులకు ప్రత్యేకంగా క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. యేసు క్రీస్తు చల్లని చూపు తెలంగాణ ప్రజలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల మీద ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు.



మార్పు కోసం... మరో ఉదయం

# పౌరసరఫరాలను నిర్వీర్యం చేసిన బిఆర్ఎస్: ఉత్తమ్

**సూర్యాపేట,డిసెంబర్25(మరో ఉదయం):**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖను నిర్వీర్యం చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నాడు హుజూర్ నగర్‌లోని చౌకధరల దుకాణాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ...'మిల్లర్ల దగ్గర ఉన్న లెవీ ధాన్యం స్వాధీనం చేసుకుంటాం. ప్రతి ఏటా సివిల్ సప్లై శాఖ 3 వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ బియ్యాన్ని తమిళనాడు, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక సిస్టం ద్వారా అమ్ముతాం. అవసరమైతే ఓపెన్ మార్కెట్‌లో బహిరంగ వేలం వేస్తాం. మిల్లర్ల వద్ద ఎలాంటి గ్యారెంటీ లేకుండా 22 వేల కోట్ల ధాన్యం గత ప్రభుత్వం పెట్టిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.





# వ్యక్తి అనుమానాస్పద మృతి

## పోలీసులకు బంధువుల ఫిర్యాదు

**ములుగు,డిసెంబర్25(మరో ఉదయం):**

జిల్లాలోని మంగపేట మండలం మల్లూరు గుట్టలో ఆకా శ్రీను(42) అనే వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందాడు. ఆదివారం బంధువుల పుట్టువెంట్రుకల కార్యక్రమానికి మల్లూరు లక్ష్మీ నరసింహస్వామి గుట్టకు శ్రీను వచ్చాడు. స్నానానికి వెళ్లి శ్రీను కనిపించకుండా పోయాడు. సోమవారం గుట్టపై ఎద్దుముక్కుతోగు వద్ద శవమై అతను కనిపించాడు. మృతుడి వీపు, ఛాతిపై గాయాలు కనిపిస్తున్నాయి. శ్రీను మృతిపై బంధువులు ఫిర్యాదు చేశారు. బంధువులు ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. క్లూస్ టీం సహాయంతో పరిసరాలను పరిశీలిస్తున్నారు. ఆలయం దగ్గరలోని సీసీ కెమెరాలను పోలీసులు ఆధారాల కోసం పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# రుణమాఫీ కోసం కరువు కోరుకుంటున్నారు

## కర్ణాటక మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు

## మంత్రి వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి

**బెంగళూరు,డిసెంబర్25(మరో ఉదయం):**

తమ రుణాల్ని ప్రభుత్వాలు మాఫీ చేస్తారన్న ఉద్దేశంతో.. ప్రతి ఏటా వాళ్లు కరువుని కోరుకుంటున్నారని కర్ణాటక మంత్రి శివానంద పాటిల్ తాజాగా రైతులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఓ కార్యక్రమంలో శివానంద పాటిల్ మాట్లాడుతూ.. 'రైతులకు నీరుతో పాటు విద్యుత్తు ఉచితంగా లభిస్తోంది. గతంలో చాలామంది ముఖ్యమంత్రులు రాష్ట్రంలో వ్యవసాయరంగ విస్తరణకు సహకారం అందించారు. విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించారు. అయితే.. రైతుల మనసులో మాత్రం 'ప్రతి ఏటా కరవు రావాలనే' కోరిక ఉంటుంది. ఎందుకంటే.. కరువు వచ్చినప్పుడల్లా ప్రభుత్వం వారి రుణాలను మాఫీ చేస్తుందని వాళ్లు భావిస్తున్నారు. కానీ.. రైతులు ఇలా కోరుకోవడం ఏమాత్రం సరికాదు' అని అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. ఆ మంత్రిపై, కర్ణాటక కాంగ్రెస్‌పై బీజేపీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. రైతులను అవహేళన చేసేలా శివానంద మాట్లాడారని, ఆయన్ను వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తోంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కేబినెట్ అంతా మూర్ఖులతో నిండిపోయిందని దుయ్యబట్టింది. 'ఇది రైతు వ్యతిరేకత ప్రభుత్వం' అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పారపట్టింది. సిద్ధరామయ్య కూడా సీఎం పదవికి రాజీనామా చేయాలని కోరింది. గతంలో నష్టపరిహార డబ్బుల కోసం రైతులు ఆత్మహత్య చేసుకుంటారని చెప్పిన శివానంద.. ఇప్పుడు కరువు కోసం రైతులు ఎదురుచూస్తారంటూ వారిని అవమానపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసిందని బీజేపీ మండిపడింది. రైతులు ఏనాడూ కరువు కోసం ఎదురుచూడలేదని కౌంటర్ ఎటాక్ చేసింది. కాగా.. శివానంద పాటిల్ ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ రైతు ఆత్మహత్యల్ని ఉద్దేశించి ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుటుంబాలకు అందించే నష్టపరిహారాన్ని ప్రభుత్వం పెంచిన తర్వాత.. కర్ణాటకలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా పెరిగాయని అన్నారు. ప్రభుత్వం నుంచి పరిహారం కోరడంలో తప్పు లేదు కానీ.. కొన్ని సందర్భాల్లో ఆర్థిక సహాయం కోసం సహజ మరణాలను కూడా ఆత్మహత్యలుగా చూపిస్తున్నారని గతంలో చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపడంతో.. ఆ తర్వాత మంత్రి వివరణ ఇచ్చుకున్నారు. రైతుల మనోభావాలను దెబ్బతీయాలని తాను భావించడం లేదని, రైతుల ఆత్మహత్యల సంఖ్యను నివేదించే ముందు డేటా కోసం వేచి ఉండాలని తాను మీడియాకు సలహా ఇస్తున్నానని చెప్పారు.

# కర్నాటక మంత్రి వ్యాఖ్యలు దారుణం

## మండిపడ్డ మాజీమంత్రి కెటిఆర్

**హైదరాబాద్,డిసెంబర్25(మరో ఉదయం):**

రైతులకు ఒకే ఒక్క కోరిక ఉందని.. ప్రతి ఏడాది కరువు రావాలని వారు కోరుకుంటున్నారని కర్ణాటక మంత్రి శివానంద్ పాటిల్ వివాదాస్పద చేసిన వివాదాస్ప వ్యాఖ్యలపై కెటిఆర్ మండిపడ్డారు. ఈ క్రమంలో ఆయన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ ( ఎక్స్ ) వేదికగా ఖండించారు. శివానంద్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎంతటి దుర్భర పరిస్థితుల్లోనైనా సరే రైతులు కరువును కోరుకోరని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి రుణమాఫీ డిమాండ్ చేయవచ్చని వారు ఆశపడుతున్నారంటూ కర్నాటక మంత్రి వ్యాఖ్యానించారు. బెళగావిలో జరిగిన ఓ సమావేశంలో రైతు రుణమాఫీలపై మంత్రి శివానంద్ పాటిల్ స్పందించారు. రైతులకు కరెంటు, నీరు ఉచితంగా లభిస్తున్నాయని.. ఎంతోమంది ముఖ్యమంత్రులు రాష్ట్రంలో వ్యవసాయరంగ బలోపేతానికి సహకారం అందించారని తెలిపారు. కానీ రైతులు మాత్రం ప్రతి ఏటా కరువు రావాలని కోరుకుంటున్నారని.. దీనివల్ల ప్రభుత్వం నుంచి రుణమాఫీ పొందవచ్చని భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. అలా మీరు కోరుకోవడం సరికాదంటూ రైతులకు సలహాలు కూడా ఇచ్చారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. రైతులపై శివానంద్ పాటిల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి.

# వందరోజుల్లో 6 గ్యారెంటీల అమలు

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**ఖమ్మం,డిసెంబర్25(మరో ఉదయం):**

కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలను వందరోజుల్లోగా అమలు చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం నాడు ఖమ్మంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తుమ్మల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తుమ్మల మీడియాతో మాట్లాడుతూ... ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో సోనియాగాంధీ ఆశీస్సులతో సుపరిపాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు. ప్రశాంతమైన ప్రగతిశీల ఖమ్మం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో తన గెలుపుకు సహకరించిన వారికి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... 'ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు అవమానాలు సహించలేరు. ఆత్మ గౌరవం కోసం కాంగ్రెస్ సీపీఐ పార్టీలను గెలిపించిన ప్రజానీకానికి శిరస్సు వహించి నమస్కరిస్తోన్నాను. వసూళ్లు లేని కబ్జాలు లేని ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో

ఉంటుంది. తల వంచే పరిస్థితి జీవితంలో రాదు. సీతారామ ప్రాజెక్ట్ గత ప్రభుత్వంలో నత్త నడకన సాగింది. సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేసి గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తాం. ఈ దేశానికే అన్నం పెట్టే శక్తి తెలంగాణకు ఉంది. పామాయిల్ సాగుతో రైతుల తలరాత మారుస్తాం. వ్యవసాయం రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలుపుతాం' అని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.



# శబరిమలకు పోటెత్తిన భక్తజనం

## ఎరుమేలికి వచ్చే వాహనాల నిలిపివేత

## పోలీసుల తీరుతో అయ్యప్పభక్తుల ఆందోళన

**తిరువనంతపురం,డిసెంబర్25(మరో ఉదయం):**

శబరిమలైకు మండల పూజల సందర్భంగా అయ్యప్పలు భారీగా తరలి రావడంతో శబరిగిరులు కిటకిటలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎరుమేలికి వచ్చే వాహనాలను ఎంఈఎస్ కాలేజీ వద్ద పోలీస్‌లు నిలిపివేస్తున్నారు. సుమారు నాలుగు గంటల పాటు పోలీస్‌లు వాహనాలను నిలిపివేశారు. దీంతో అటక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ వాహనాలను అనుమతించాలని ఏపీ, తెలంగాణ, తమిళనాడుకు చెందిన పలువురు అయ్యప్పస్వాములు రోడ్డుపై ఆందోళనకు దిగారు. పోలీస్‌ల తీరుకు నిరసనగా రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా పోలీస్‌లు, కేరళ ప్రభుత్వం ఏర్పాట్లు చేయలేదని అయ్యప్పలు ఆరోపిస్తున్నారు. దీంతో పంబ నుంచి సన్నిధానం వరకు భారీగా క్యూలైన్లు నిలిచిపోయాయి. ఈనెల 27తో మండల పూజలు ముగియనున్నాయి. వరుస సెలవులు కావడంతోకూడా భక్తులు భారీగా శబరిమలైకు వస్తున్నారు. అనూహ్య రద్దీ కారణంగా వర్చువల్ క్యూ బుకింగ్‌లను తగ్గించడానికి ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు చర్యలను చేపట్టింది. శబరిమల అయ్యప్ప ఆలయానికి భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్ లాంటి రాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. శబరిమలలో భక్తుల రద్దీ పెరగడంతో నాలుగు కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. పలువురు భక్తులు వాహనాలను వదిలేసి ఎరుమేలి నుంచి శబరిమలకు పాదయాత్రగా వెళ్తున్నారు. భక్తులు భారీ సంఖ్యలో రావడంతో కేరళ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేసింది. కొందరు భక్తుల స్వామి వారిని దర్శనం చేసుకోవడానికి 24 గంటల నుంచి 36 గంటల సమయం పడుతుండడంతో వెనుదిరుగుతున్నారు. స్వామి మాలధారణలో ఉన్న చిన్నారులు సైతం నానా ఇబ్బందులు పడుతున్నారు. భక్తులు అధిక సంఖ్యలో వస్తుండడంతో అటవీ మార్గంలో ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు అటవీ శాఖ అధికారులు అనుమతి ఇస్తున్నారు. ఎరుమేలి నుంచి పంపా వరకు అటవీ గుండా ప్రయాణం చేయాల్సి ఉంటుంది.

# ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోల హతం

**రాయపూర్,డిసెంబర్25(మరో ఉదయం):**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ సుక్మా జిల్లాల సరిహద్దులోని తుమక్‌పాల్-దబ్బాకున్నా గ్రామాల మధ్య ఆదివారం సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు నక్సలైట్లు ప్రాణాలు కోల్పోయారు. దంతెవాడ జిల్లాలో నక్సలైట్లు కదలికలు ఉన్నట్టు సమాచారం అందడంతో పోలీస్‌లు, ఆర్మీ జవాన్లు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. కాటే, కళ్యాణ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల దబ్బాకున్నా గ్రామ శివార్లలోని కొండపై ఉన్న నక్సలైట్లను ఆదివారం సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో భద్రతా సిబ్బంది చుట్టుముట్టడంతో ఎన్‌కౌంటర్ చోటు చేసుకుందని బస్తర్ రేంజ్ ఐజీపీ సుందర్ రాజ్ చెప్పారు. సంఘటన స్థలంలో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి లభ్యమైనట్టు తెలిపారు.

# అమృత భారత్ ఎక్స్‌ప్రెస్‌కు 30న మోడీ పచ్చజెండా

**న్యూఢిల్లీ,డిసెంబర్25(మరో ఉదయం):**

సామాన్య ప్రజానీకం కోసం మరిన్ని సౌకర్యాలు, మరింత వేగంతో ప్రయాణించే 'అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్'ను భారత రైల్వే శరవేగంగా పట్టాల మీదుగా తీసుకువస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ డిసెంబర్ 30న ఈ సరికొత్త ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి ప్రారంభించనున్నారు. గంటకు 130 కిలోమీటర్ల వేగంగా ప్రయాణించే ఈ పుష్-పుల్ రైలు ప్రధానంగా వలస కార్మికులకు మరింత ప్రయోజనకారిగా ఉండనుంది. వందే సాధారణ్‌గా గతంలో పిలుచుకున్న ఈ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను వందేభారత్ తరహాలో మరింత డైనమిక్‌గా డిజైన్ చేశారు. పుష్‌పుల్ ఆపరేషన్ కావడంతో రైలు వేగం పెరిగి ప్రయాణ సమయం తగ్గుతుంది. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో 22 కోచ్‌లు ఉంటాయి. అన్‌రిజర్వ్‌డ్ పాసింజర్ల కోసం 8 జనరల్ సెకెండ్ క్లాస్ కోచ్‌లు, 12 సెకెండ్ క్లాస్ 3-టైర్ స్లీపర్ కోచ్‌లు, రెండు గార్డు కంపార్ట్‌మెంట్లు ఉంటాయి. దివ్యాంగ ప్రయాణికులకు, మహిళలకు తగు సదుపాయాలు ఉన్నాయి.

# బొగ్గుపెల్లలు పడి లారీ డ్రైవర్ దుర్మరణం

**జయశంకర్ భూపాలపల్లి,డిసెంబర్25(మరో ఉదయం):**

జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. బొగ్గు పెల్లలు మీద పడి లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన గణపురం మండలం కేటీపీలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. బుర్ర కొమురయ్య అనే లారీ డ్రైవర్ మృతి కేటీపీలో బొగ్గులోడుతో వెళ్లిన ఆయన అన్‌లోడ్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు బొగ్గు పెల్లలు మీద పడ్డాయి. దీంతో ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడు.

# ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం అదృశ్యం

## కూతురు ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు

**హైదరాబాద్,డిసెంబర్25(మరో ఉదయం):**

నగరంలోని మలక్‌పేట ఆర్థిక ఇబ్బందులతో ఓ కుటుంబం అదృశ్యం అయింది. అదృశ్యం అయిన వారిని వరాహమూర్తి, దుర్గ దంపతులుగా తెలుస్తోంది. అయితే వీరు హైదరాబాద్‌లోని మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సలీమ్ నగర్‌లో నివశిస్తున్నారు. వీరికి ముగ్గురు ఆడపిల్లలు ఓ అబ్బాయి సత్య భైరవ ఉన్నారు. ముగ్గురు కూతుర్లకు దంపతులు పెళ్లిళ్లు చేశారు. మహమ్మద్ ఖాన్ జ్యూవెలరీ షాప్‌లో తండ్రి కొడుకులు ఉద్యోగం చేస్తున్నారు. సుమారు 50లక్షల వరకు అప్పులు చేయడంతో తండ్రీకొడుకులు నిస్సహాయ స్థితిలో ఉన్నారు. వీరు చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ జీవనం సాగిస్తున్నారు. వడ్డీలు పెద్ద మొత్తంలో ఉండడంతో అవి కట్టి కట్టి మరీ అప్పుల లోతులోకి కుటుంబం కూరుకుపోయింది. ప్రత్యామ్నాయ మార్గం లేక కుటుంబసభ్యులు చావుకు సిద్ధమయ్యారు. 'మాకు చావు తప్ప వేరే మార్గం లేదు క్షమించండి, మా చావుకు ఎవరు బాద్యులు కారు అంటూ' ఓ లెటర్ రాసి అదృశ్యం అయ్యారు. ఇంట్లో ఈ నెల 20వ తేదీ రోజు ఓ పేపర్ పైన రాసి సెల్ ఫోన్లు ఇంట్లో వదిలేసి ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులు వెళ్లిపోయారు. ఈ విషయం తెలుసుకున్న కూతురు చాముండేశ్వరి మలక్ పేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# 14వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

## ప్రభుత్వ తీరుపై మండిపాటు

**విజయవాడ,డిసెంబర్25(మరో ఉదయం):**

ప్రభుత్వ తీరును నిరసిస్తూ అంగన్వాడి కార్యకర్తలు హరికథ చెబుతూ ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం హరి కథలు చెప్పకుండా తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్యకర్తలకు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ధర్నా చౌక్ లో చేపట్టిన సమ్మె 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మచిలీపట్నం సెక్టార్ కార్యదర్శి పి.రెజీనా రాణి మాట్లాడుతూ ? తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. 12 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రభుత్వం హరికథలు చెబుతుందని విమర్శించారు. బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఎంఎ÷-లాయిస్ యూనియన్ నాయకులు ఎం డి.యునస్, ఏ.ఏడు కొండలు, రమేష్ సంఘిబావం తెలిపారు.

# ఇంటర్ విద్యార్థిపై సామూహిక అత్యాచారం

## ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు

**భోపాల్,డిసెంబర్25(మరో ఉదయం):**

ఇంటర్ ఫస్టియర్ విద్యార్థినికి మాయమాటలు చెప్పి ఆమెను అడివిలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారం చేశారు. ఆమెను అక్కడి నుంచి మరో రాష్ట్రానికి తీసుకెళ్లి ఆమెపై మరో మూడు రోజుల పాటు అత్యాచారం చేసిన సంఘటన మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లాలో జరిగింది. దీనిపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇన్‌స్టాగ్రామ్‌లో

సదరు యువతికి గోల్డీ, షారూఖ్, అనురాగ్ అనే స్నేహితులు ఉన్నారు. స్మార్ట్‌ఫోన్‌లో ముగ్గురితో కలిసి చాటింగ్ చేసేది. డిసెంబర్ 21 సాయంత్రం 4 గంటలకు పాఠశాలు నుంచి ఇంటికి వెళ్లటానికి జామ్నియా రోడ్డులో యువతి బస్సు కోసం ఎదురుచూస్తుంది. ఆమె స్నేహితులు హరీష్, అనురాగ్ బైక్‌పై వచ్చి ఆమెతో మాట్లాడారు. ఇద్దరు ఆమెను బైక్‌పై అడవిలోకి తీసుకెళ్లారు. అప్పటికే అక్కడ షారూక్, గోల్డీ ఉన్నారు. విద్యార్థినిపై గోల్డీ, షారూక్‌లు అత్యాచారం చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. గోల్డీ బైక్‌పై తిరుగొచ్చి ఆమెను బస్సులో మహారాష్ట్రకు తీసుకెళ్లాడు. అక్కడ ఓ చెరుకు తోటలో ఆమెపై మళ్లీ అత్యాచారం చేశాడు. బాధితురాలు ఇంటికి వెళ్లాలని గొడవ చేయడంతో మహారాష్ట్ర నుంచి ఖాండ్వాకు వెళ్లే బస్సులో ఎక్కించారు. బాధితురాలు ఇంటికి చేరుకున్న తరువాత తన తండ్రికి విషయం చెప్పింది. వెంటనే కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళ అనుమానాస్పద మృతి

## హత్య చేశారని గ్రామస్థుల అనుమానం

**నెల్లూరు,డిసెంబర్25(మరో ఉదయం):**

జిల్లాలోని ఓజిలి మండలం పెదపరియ్య అరుంధతివాడలో చెంగమ్మ అనే మహిళ అనుమానస్పద స్థితిలో మృతిచెందింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఆ మహిళతో గత కొంతకాలంగా భువనగిపాళెంకు చెందిన శివ అనే వ్యక్తి వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే అతనే ఈ హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నుంచి నిందితుడు పారిపోతుండగా పట్టుకోని గుడిలో బంధించినట్లు గ్రామస్తులు చెప్పారు. తాను శబరిమలై దర్శనం చేసుకుని ఉదయం ఇంటికి వచ్చే సరికి ఆమె ఆత్మహత్య చేసుకుని ఉందని నింతుడు శివ తెలిపారు. పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే సంఘటన స్థలానికి వచ్చి పరిసరాలను పరిశీలించారు. పోస్టుమార్టం కోసం ఆమె మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా.. ఆధారాల కోసం దగ్గరిలో ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. అయితే ఆమెది హత్య లేక ఆత్మహత్య అనేది పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

# న్యూఇయర్ ఈవెంట్‌కు అనుమతి తప్పనిసరి

## స్పష్టం చేసిన అడిషనల్ డిసిపి

**హైదరాబాద్,డిసెంబర్25(మరో ఉదయం):**

నగరంలో నిర్వహించే నూతన సంవత్సర వేడుకల ఈవెంట్‌లకు పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అడిషనల్ డీసీపీ నంద్యాల నర్సింహరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం నాడు తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ...'సన్‌బర్న్‌ఈవెంట్‌కు పోలీసులు అనుమతి తీసుకోలేదు. కానీ బుక్ మై షో ద్వారా టికెట్లు అమ్మకాలు చేస్తున్నారు. దీంతో ఈవెంట్‌కి పోలీసుల అనుమతి లేకుండా టికెట్లు అమ్మకాలు చేశారు. సన్ బర్న్ నిర్వాహకుడు సుమన్‌పై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఈఎఫ్ఐ నమోదు చేశాం. బుక్ మై షో నోడల్ ఆఫీసర్‌కి నోటీసులు ఇస్తాం. ఈవెంట్లు నిర్వహించే ఆర్గనైజర్లు మైనర్లను అనుమతించకూడదు. ఈవెంట్‌లో డ్రగ్స్ దొరికితే కఠిన చర్యలు

తీసుకుంటాం. బయట నుంచి తెచ్చి డ్రగ్స్ సేవించిన కూడా ఈవెంట్ వారిదే బాధ్యతని అడిషనల్ డీసీపీ నంద్యాల నర్సింహరెడ్డి పేర్కొన్నారు.

# ధాన్యం విక్రేతల ఖాతాలో నగదు జమ

**నూజివీడు,డిసెంబర్25(మరో ఉదయం):**

జిల్లాలో ధాన్యం విక్రయించిన 34,041 మంది రైతులకు రూ.367.08 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశామని జెసి లావణ్య వేణి తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సోమవారం జెసి మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 5.66 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని ప్రాథమికంగా అంచనా వేసామన్నారు. జిల్లాలోని 251 రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరించి 21 రోజుల వ్యవధిలో ధాన్యం డబ్బు ఖాతాల్లో వేస్తున్నామన్నారు.

మరో ఉదయం






# సితారతో మహేశ్‌బాబు చిత్రం...

## లైక్ కొట్టిన అర్జున్

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ప్రతి అగ్రనటుడికి సామజిక మాధ్యమాల్లో విపరీతమైన ఫాలోయింగ్ ఉండటమే కాకుండా, వాళ్ళు పెట్టిన పోస్టులు వార్తలుగా కూడా అవుతూ ఉంటాయి. అలాగే తెలుగులో నటులకు వున్నన్ని అభిమాన సంఘాలు, అభిమానులు వేరే భాషా నటులకి లేవు. నటులకు లేకున్నా అభిమానులకు మాత్రం విభేదాలు ఉంటాయి. పక్కహీరోతో పోల్చి విమర్శలు చేస్తుంటారు. కలెక్షన్స్, రికార్డుల వలెనే ఈ అగ్ర నటుల మధ్య అంతరాలు వస్తూ ఉంటాయి అని అభిమానులు అనుకుంటూ వుంటారు. కానీ నిజానికి ఈ నటుల మధ్య ఎటువంటి విభేదాలు వుండవు. ప్రొఫెషనల్ గా వాళ్ళ మధ్య పోటీ ఉండొచ్చు ఏమో గానీ, నటులుగా వాళ్ళందరూ ఒకటే. ఇంతకు ముందు చాలామంది అదే విషయాన్నీ వేదికలమీద కూడా చెప్పారు, కానీ సామజిక మాధ్యమాల్లో మాత్రం అభిమానులు ఇతర నటుల్ని దూషించడం లాంటివి చేస్తూ వుంటారు. అయితే మా మధ్య అలాంటివి లేవని అల్లు అర్జున్ ద్వారా మరోమారు నిరూపించారు. మహేష్ బాబు తన కుమార్తె సితార పాపతో వున్న ఫోటో ఒకటి తన ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. ఆ పోస్టుకి అల్లు అర్జున్ లైక్ కొట్టారు, ఇప్పుడు ఇది వైరల్ అవుతోంది. అల్లు అర్జున్, మహేష్ బాబు పెట్టిన ఫోటోకి లైక్ కొట్టారు అని సామజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ వస్తోంది. అల్లు అర్జున్ తో పాటు, సమంత, శృతి హాసన్, అడివి శేష్ ఇంకా చాలామంది ఈ ఫోటో కి లైక్ కొట్టారు. అయితే ఇలా ఒక స్టార్ పెట్టిన పోస్టుకి ఇంకో స్టార్ లైక్ కొట్టడం కూడా వైరల్ అవటం, అభిమానులని అలరించటం సంతోషమే కదా!







# మళ్లీ బిజీ అవుతున్న నిత్యామీనన్

ఆ మధ్య కాస్త నిదానించిన నిత్యామీనన్ గత ఏడాది 'తిరు' సినిమాతో మళ్లీ జూలు విదిల్చింది. అటు తమిళంలో, ఇటు తెలుగులో మంచి హిట్ అందుకుంది. దాదాపు తన కెరీర్ ముగిసిందని అందరూ అనుకుంటున్న సమయంలో వచ్చిన 'తిరు' నిత్యామీనన్‌కి మళ్లీ పెద్ద బ్రేక్‌గా నిలిచిందని చెప్పక తప్పదు. ఆ తర్వాత 'కుమారి శ్రీమతి' వెబ్‌సిరీస్ కూడా తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం తమిళంలో జయం రవి హీరోగా తను నటిస్తున్న చిత్రం 'కాదలిక్క నేరమిల్లై'. 60ఏళ్ల క్రితం ఇదే పేరుతో తమిళంలో ఓ చిత్రం రూపొందింది. ఆ సినిమా ఇప్పటికీ అక్కడ క్లాసిక్. ఆ పేరుతో ఇప్పుడు సినిమా చేయడం అంటే నిజంగా సాహసమే. ఉదయ్‌నిధి స్టాలిన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆయన భార్య కిరుతిగ ఉదయ్‌నిధి

దర్శకురాలు. ఈ సినిమా గురించి నిత్యామీనన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'మణిరత్నం 'ఓకే కణ్మని' తర్వాత నేను చేస్తున్న పూర్తిస్థాయి ప్రేమకథ ఇది. ఇందులో పాత్ర చాలా భిన్నంగా ఉంటుంది. కురితిగ అద్భుతమైన దర్శకురాలు. తను నా పాత్రను తీర్చిదిద్దిన తీరు అద్భుతం. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేశాం. బహుశా సమ్మర్‌లో విడుదల ఉండొచ్చు. నేను మాత్రం ప్రేక్షకుల మధ్యలో కూర్చొని ఈ సినిమా చూస్తా' అని చెప్పుకొచ్చింది నిత్యామీనన్









# సలార్ లైన్ వినగానే... మెరుపులా అనిపించింది

## చిత్రం ఒప్పకోవడంపై ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం 'సలార్' సక్సెస్‌ని ఆస్వాదిస్తున్నారు. గత రెండు చిత్రాలు నిరుత్సాహపరచడంతో ఈ సినిమా విజయాన్ని, అన్ని రకాలుగా ఎంజాయ్ చేస్తున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం గత వారం ప్రేక్షకుల ముందుకొచ్చి సక్సెస్‌బాటలో కొనసాగుతోంది. ఈ చిత్రం ఆయన కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ చిత్రాల జాబితాలో చేరింది. తాజాగా ప్రభాస్ ఓ హాలీవుడ్ మీడియాతో మాట్లాడారు. ఈ చిత్రం అంగీకరించడం వెనకున్న ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. సలార్ లైన్ వినగానే ఒక మెరుపులా అనిపించింది. కథ, దర్శకుడు నెరేట్ చేసిన తీరు ఎంతో నచ్చింది. అందుకే విన్న వెంటనే అంగీకరించా. ఇన్నేళ్ల నా జర్నీలో ఇదొక భిన్నమైన పాత్ర. ఛాలెంజ్‌తో కూడుకున్నది. 'బాహుబలి' నా కెరీర్‌కు ఒక బెంచ్‌మార్క్‌ను క్రియేట్ చేసింది. ఆ తర్వాత ఎంచుకున్న సినిమాలన్నీ కొత్తదనం ఉండేలా చూసుకున్నా. అందులో భాగంగానే 'సలార్'ను అంగీకరించా. నేటి ప్రేక్షకులు వైవిధ్యమైన కంటెంట్‌ను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా భారతీయ చిత్రాల గురించే చర్చించుకుంటోంది. టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ అని కాకుండా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అని గుర్తిస్తున్నారు. రాజమౌళి, ప్రశాంత్‌నీల్ వంటి దర్శకులతో పనిచేయడం అద్భుతమైన అనుభూతి. సలార్ పార్ట్ 1 చివరిలోనే రెండో భాగం ఉంటుందని స్పష్టం చేశాం. మొదటి పార్ట్‌తో పోలిస్తే రెండో పార్ట్ మరింత అద్భుతంగా ఉంటుంది. అంచనాలకు మించి ఉంటుందని ప్రభాస్ చెప్పారు. సినిమా టీమ్ ఊహించినట్లుగా అంచనాలను అందుకుందీ చిత్రం. వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ', సందీప్‌రెడ్డి వంగా తో 'స్పిరిట్'లో నటిస్తున్నారు. మారుతిలో ఓ చిత్రంతో బిజీగా ఉన్నారు.

# బందీగా వస్తోన్న ఆదిత్య ఓం

సింగిల్ క్యారెక్టర్‌తో సినిమాను నడిపించడం అంటే మామూలు విషయం కాదు. ఇలాంటి ప్రయోగమే టాలీవుడ్ హీరో ఆదిత్య ఓం చేయబోతున్నారు. 'లాహిరి లాహిరి లాహిరిలో' సినిమాతో నటుడిగా మంచి గుర్తింపు పొందిన ఆదిత్య ఓం.. ఆ తర్వాత డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తూ వస్తున్నారు. ఈసారి ఆదిత్య ఓం 'బందీ' అంటూ సరికొత్త కాన్సెప్ట్‌తో అందరినీ ఆకట్టుకునేందుకు రాబోతున్నారు. గల్లీ సినిమా బ్యానర్‌పై ఈ మూవీని వెంకటేశ్వరరావు దగ్గు, తిరుమల రఘు నిర్మిస్తుండగా.. తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్‌లో సినిమా కాన్సెప్ట్ గురించి చెప్పారు. ఒక సగటు మనిషి కోరుకునేవి ఎలా ఉంటాయో చూపించారు. ఏ మన్గి÷నా ఆహారం, నీరు, డబ్బు, స్వాతంత్య్రం కోరుకుంటారు. స్వేచ్ఛగా విహరించాలని అనుకుంటాడు. అలాంటి వ్యక్తి జీవితంలో ఏర్పడిన ఘట్టాలనే బంధీగా రూపొందించారు. ఇక ఈ ట్రైలర్‌లో అన్ని రకాల ఎమోషన్స్‌ను ఆదిత్య ఓం చూపించారు. చివరకు నగ్నంగా కనిపించే షాట్ మాత్రం అందరినీ ఆశ్చర్యపరచడం ఖాయం. అందుకే ఈ ట్రైలర్ ప్రస్తుతం వైరల్‌గా మారి టాప్‌లో ట్రెండ్ అవుతోంది. విశేషం ఏమిటంటే.. ఈ ట్రైలర్‌లో ఒక్క డైలాగ్ కూడా లేకపోవడం. ఈ చిత్రానికి వీరల్, లవన్, సుదేష్ సావంత్ సంగీతాన్ని అందించగా.. మధుసూధన్ కోట సినిమాటోగ్రఫర్‌గా వ్యవహరించారు. దేశంలోని పలు అటవీ ప్రాంతాల్లో ఈ మూవీని షూట్ చేసినట్లుగానూ.. ఇందులో ఆదిత్య ఓం ఎలాంటి డూప్ లేకుండా అన్ని రకాల స్టంట్స్ చేసినట్లుగా మేకర్స్ చెప్పుకొచ్చారు. మూడేళ్లు కష్టపడి ఏడాదిలో ఉండే అన్ని రుతువుల్ని కవర్ చేస్తూ ఈ మూవీని షూట్ చేసినట్లుగా వారు పేర్కొన్నారు. పర్యావరణ సంరక్షణ మీద తీసిన ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామని తెలిపారు.




# సలార్ నచ్చలేదన్న పాయల్ ఘోష్

మంచు మనోజ్ హీరోగా వచ్చిన ప్రయాణం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది బెంగాలీ భామ పాయల్ ఘోష్. ఆ తర్వాత తారక్ నటించిన ఊసరవెల్లి సినిమాలో కీలక పాత్ర పోషించింది. ఈ రోల్ పాయల్ ఘోష్‌కు మంచి పేరు తెచ్చిపెట్టింది. కానీ అవకాశాలు మాత్రం సో సోగానే వచ్చాయి. బాలీవుడ్‌లో పలు సినిమాలు చేసిన ఆమెకు పెద్దగా గుర్తింపు రాలేదు. ఇక గత కొంత కాలంగా ఈమె సినిమాలకు దూరంగా ఉంటుంది. అయితే అప్పుడప్పుడు పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ.. నెట్టింట తెగ సందడి చేస్తుంది ఈ భామ. తాజాగా ప్రభాస్ నటించిన సలార్ సినిమాపై కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.

రీసెంట్‌గా సలార్ సినిమా చూసిన పాయల్ ఘోష్.. తనకు సలార్ సినిమా నచ్చలేదని తెలిపింది. అయితే ఈ వ్యాఖ్యలపై ప్రభాస్ అభిమానులు ఆమెను సోషల్ మీడియాలో ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. తాజాగా ఈ ట్రోలింగ్‌పై పాయల్ స్పందిస్తూ.. నాకు సలార్ సినిమా నచ్చలేదంటే ప్రభాస్ నచ్చలే అని అర్థం కాదు. ప్రభాస్ అంటే నాకు చాలా ఇష్టం అంటూ అభిమానులకు కౌంటర్ ఇచ్చింది. కాగా.. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాను ఊపేస్తుంది.



Edited,printed,published and Owned by sredharPrinted at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com